COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 01 జూన్, 2022.

## కాంగ్రెస్ నాయకుల అరెస్టుకు ఖండన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పేరు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఛలో అమలాపురం కార్యక్రమానికి బయలుదేరుతున్న కాంగ్రెస్, వి.సి.కె. తదితర పార్టీల నాయకులను విజయవాడలోనే అరెస్టు చేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి ఖండిస్తున్నది.

అంబేద్కర్ పేరును వ్యతిరేకిస్తూ అరాచకం సృష్టించిన దుండగులను వదిలి సామాజిక న్యాయం కోసం గళం విప్పుతున్న నాయకులను అరెస్టు చేయడం అక్రమం. అరెస్టైన నాయకులు పిసిసి అధ్యక్షుడు ఎస్.శైలజానాథ్, కొరివి వినయ్‌కుమార్, వి.సి.కె. పార్టీనాయకులు విద్యాసాగర్ తదితరులను విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్‌లో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పరామర్శించారు. స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ అగ్రకుల దురహంకారాన్ని రెచ్చగొట్టి అరాచకం సృష్టించడానికి కారకులైన బిజెపి, సంఘ్ పరివారం కుట్రలను అర్థం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కోనసీమ జిల్లాకు డా॥ బి.ఆర్.అంబేద్కర్ పేరును కొనసాగించాలని, ఒత్తిళ్ళకు లొంగితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

J. Jayaram

(జె.జయరాం)
ఆఫీసు కార్యదర్శి